# క్యాతనపల్లి చెరువులో చేప పిల్లల విడుదల



4లో

మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శుక్రవారం | 6 | అక్టోబర్ | 2023 | పేజీలు : 6

## ఎన్నికల సమయం దగ్గరపడుతున్నా..

# కాంగ్రెస్‌లో ఇంకా కనపడని జోష్



**సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల విషయంలోనూ అంటీ ముట్టని వ్యవహారం**

**భూమిపూజ, శంకుస్థాపనలతో దూసుకుపోతున్న బిఆర్ఎస్**

**ముఖ్యనేతల పర్యటనలతో బిజెపి బిజీ బిజీ ..**

మంచిర్యాల, అక్టోబర్ 5 (మనం న్యూస్): తెలంగాణా రాష్ట్రంలో ఒక వైపు అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. మరో వైపు అధికార పార్టీ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పోటీ చేయబోయే గెలుపు గుర్రాల 114 మందిని ప్రకటించి జోష్ మీద ఉండగా, కాంగ్రెస్ పార్టీలో ఇంకా ఆ జోష్ కనపడటం లేదు. అధికార పార్టీ మాత్రం కోట్ల నిధులతో అభివృద్ధి పనుల పేరున భూమిపూజ, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల పేరున బిఆర్ఎస్ దూసుకు పోతోంది. ఇప్పటికే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కెటిఆర్ చెన్నూర్ మిగతా 2లో..

# సింగరేణి ఉద్యోగులకు 32శాతం లాభాల వాటా

**16న రూ.711.8 కోట్ల పంపిణీ**




మంచిర్యాల, అక్టోబర్ 5 (మనం న్యూస్): సింగరేణి అధికారులకు, ఉద్యోగులకు ఈ నెల 16వ తేదీన 2022-23 వార్షిక సంవత్సర లాభాలను చెల్లించడానికి ఎట్టకేలకు సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం ఆదేశాలు జారీ చేసింది. కంపెనీకి వచ్చిన 2,222.46 కోట్ల రూపాయల నిఖర లాభాల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రకటించిన విధంగా 32 శాతాన్ని లెక్కలోకి తీసుకుని అధికారులకు, ఉద్యోగులకు 711.8 కోట్ల రూపాయలను సింగరేణి యజమాన్యం ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ జేయనుంది. విధి, విధానాల ప్రకారం 2022-23 వార్షిక సంవత్సరంలో వంద ఆక్యువల్ మస్టర్లు చేసిన వారు మాత్రమే ఈ లాభాలు పొందడానికి అర్హులు. లాభాల్లో 85 శాతం హాజరు మీద ఒక శాతం ఇన్సెంటివ్ పెర్ఫార్మన్స్ మీద, 14 శాతం గ్రూప్ పెర్ఫార్మన్స్ అనగా గని, ఏరియా, కంపెనీ లెవెల్ లెక్కలోకి తీసుకోవడం జరుగుతుంది. ఎవరైతే ట్రైనీస్ ఉన్నారో వారికి కూడా ఈ లాభాల వాటాకు అర్హులైనప్పటికీ 31.03.2023 వరకు 100 మస్టర్లు మిగతా 2లో..

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

**అతి త్వరలో**
**కరీంనగర్ ఎడిషన్ కేంద్రంగా వెలువడనున్న**

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** కరీంనగర్ టౌన్ & ఎడ్యూకేషన్, సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి, టౌన్, రూరల్, రామడుగు
**పెద్దపల్లి :** పెద్దపల్లి ఆర్.సి, టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్
**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల టౌన్, తంగళ్ళపల్లి, వేములవాడ (ఆర్.సి), రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, బోయినిపల్లి.
**జగిత్యాల :** జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల, ఎండపల్లి
**నిజామాబాద్ :** నిజామాబాద్ క్రైం, టౌన్, రూరల్, బాల్కొండ, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, నవీపేట్, వేల్పూర్, ఆర్మూర్ టౌన్, రూరల్, మాక్లూర్, నందీపేట్.
**ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి** జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్‌తో పాటు మండల విలేఖరులు కావలెను.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
**కె. తిరుపతి రెడ్డి,** మేనేజర్, బ్యూరో ఇంచార్జి
**సెల్ : 83339 98076**

- Friends Digitals, KNR - 7989030554

## ఎన్నికల సమయం దగ్గరపడుతున్నా..

# కాంగ్రెస్‌లో ఇంకా కనపడని జోష్

మొదటి పేజీ తరువాయి..

నియోజక పరిధిలో సుడిగాలి పర్యటన చేసి పలు కోట్ల నిధులతో అభివృద్ధి కారక్రమాలకు హాజరయ్యారు. మంచిర్యాల నియోజవర్గం లో పెద్దపల్లి ఎంపి వెంకటేష్ నేత బోర్లకుంట, ఎమ్మెల్యే దివాకర్ రావులు కూడా అభివృద్ధి పనుల పేరున భూమిపూజ, శంకుస్థాపనలు చేసారు. ఇక భారతీయ జనతా పార్టీ కూడా మంచిర్యాల నియోజకవర్గంలో ముఖ్యనేతలను రప్పిస్తూ వారి పర్యటనలతో బిజీ అయింది. ఆ పార్టీ ముఖ్య నేత దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామిల రాకతో ఆ పార్టీలో జోష్‌ను పెంచారు. వారిద్దరి పర్యటన మిగిలిన జిల్లా నియాజవర్గాలకు కూడా కొంత మేరకు ప్రభావాన్ని చూపిస్తుందని చెప్పవచ్చు. బెల్లంపల్లిలో మాత్రం అక్కడ బిఆర్ఎస్ అభివృద్ధి పనులను చేస్తున్న తక్కువనే చెప్పాలి. జిల్లాలో బిఆర్ఎస్ ఇలా దూసుకుపోతుంటే , కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో జోష్ నిపడం లేదు.

### సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల విషయంపై ఉదాసీన వైఖరి.....?

ముఖ్యంగా మినీ అసెంబ్లీ ఎన్నికలుగా భావించే సింగరేణి ఎన్నికల విషయంపై కాంగ్రెస్ పార్టీ, దాని అనుబంధ కార్మిక సంఘం సింగరేణి కోల్ మైన్స్ యూనియన్ ఉదాసీన వైఖరిని అవలంభిస్తూ, అంటీ ముట్టని వ్యవహారంలాగా చూసి చూడనట్లు ముందుకు పోతుండటంతో స్థానిక నాయకులకు, కార్యకర్తలకు మింగుడు పడటం లేదు. వారికి కూడా ఏమి అర్థం కావడం లేదు. ఈ విధమైన వైఖరిని ఎందుకు ఎంచుకున్నట్లో ఎవరికీ తెలియదని, ఎదో ఒక విషయం ఈ ఎన్నికల పట్ల చెప్పక పోతే కార్మిక క్షేత్రంలో ఆ ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఖచ్చితంగా చూపుతుందని ఈ యూనియన్ ప్రముఖ కార్మిక నాయకుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ చెప్పుకో తగిన మాట ఏమిటంటే సింగరేణిలో మూడవసారి 2003లో జరిగిన గుర్తింపు సంఘ ఎన్నికల్లో సింగరేణి కోల్ మైన్స్ యూనియన్ సింగరేణి గుర్తింపు సంఘంగా గెలవడం, అపుడు 93వేల470 కార్మికులు ఎన్నికల్లో ఓట్లు వేశారు. ఆ ప్రాభవం ఇపుడు ఎందుకు సంపాదించుకోవడం ముఖ్యం అనేది కార్యకర్తల మనస్సులో ఉన్న అభిప్రాయం. రేవంత్ రెడ్డి చేతిలోకి కాంగ్రెస్ పార్టీ పగ్గాలు వచ్చిన తర్వాత పార్టీలో జోష్ పెరిగింది. బిఆర్ఎస్‌కు ధీటుగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ దశలో కోల్ బెల్ట్ లోని అసెంబ్లీ స్థానాల్లో సత్తా చూపాలంటే ఇక్కడ ఉండే కార్మిక ఓట్లు చాల కీలకమైనవి. గెలుపోటముల్లో వీరి పాత్ర కీలకమైందే కాబట్టి సింగరేణి ఎన్నికల విషయం పై కాంగ్రెస్ పార్టీ , దాని అంబంధ కార్మిక సంఘం సింగరేణి కోల్ మైన్స్ యూనియన్‌లు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాయకులు, కార్యకర్తల అభిప్రాయం.

### జోష్ తో బరిలోకి దిగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎవరు.....?

ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరంగా చూస్తే , మొత్తం 10 నియోజక వర్గాల అసెంబ్లీ సెగ్మెంట్‌లలో బిఆర్ఎస్ పార్టీ నుంచి అభ్యర్థులు రాబోయే అసెంబ్లీ ఎన్నికల పోటీకి రెడీగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇంకా మీనమేషాలు లెక్క పెడుతోంది. ఆదిలాబాద్, నిర్మల్, బోథ్(ఎస్టీ), ఖానాపూర్(ఎస్టీ), ముథోల్, సిర్పూర్ కాగజ్ నగర్, ఆసిఫాబాద్(ఎస్టీ), మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ లో కాంగ్రెస్ పార్టీ తరపున ఖరారు కావలసి ఉంది. మంచిర్యాల, బెల్లంపల్లి(ఎస్సీ),చెన్నూర్(ఎస్సీ) నియోజక వర్గాలను ఒకసారి పరిశీలిస్తే ఓటర్లలో మహిళలు, రైతులు, యువకులతో పాటు అభ్యర్థి గెలుపో టములను శాసించే సింగరేణి కార్మికులు, వారి కుటుంబసభ్యులు ఓటర్లుగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మంచిర్యాల నియోజకవర్గంలో కొక్కిరాల ప్రేమసాగర్ రావుకు నూటికి నూరు శాతం టికెట్ ఖరారైనట్టే. ఒక వేళ ఆయన పోటీలో లేకుంటే అయన సతీమణి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సురేఖకు టికెట్ ఖచ్చితంగా వచ్చే విషయంలో సందేహమే లేదు. ఇక బెల్లంపల్లి(ఎస్సీ) నియోజక వర్గంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి గడ్డం వినోద్ టికెట్ ఆశిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వీర విధేయులు మాజీ కేంద్ర మంత్రి అయిన, స్వర్గీయ కాకా అని పిలుచుకునే గడ్డం వెంకటస్వామి కుమారుడు ఈయన. 2018 ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజవర్గం లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇయ్యకపోడంతో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. ఈసారి ఎలాగైనా గెలవాలన్న కసితో ఉన్నారు. తన మాతృ పార్టీ కాంగ్రెస్ నుంచే పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. మరి హస్తం పార్టీ ఈయనకు టికెట్ ఇస్తుందా, గతంలో లాగే మొండి చెయ్యి చూపిస్తుందా చూడాలి. ఇక్క డ గమనించాల్సిన విషయం ఏమిటంటే గడ్డం వినోద్ కాంగ్రెస్ పార్టీ నుంచి 2004లో చెన్నూర్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత, మంత్రిగా కూడా కాంగ్రెస్ పార్టీ అవకాశాలు ఇచ్చింది. తిరిగి 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసినా గడ్డం వినోద్ బిఆర్ఎస్ అభ్యర్థి నల్లాల ఓదెలు చేతిలో ఓడిపోయారు. అప్పుడున్న ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షతో ఓటర్లు బిఆర్ఎస్ వైపు నిలబడ్డారు. ఇక చెన్నూర్‌ను వదలి బెల్లంపల్లి వైపు మొగ్గు చూపడం మొదలు పెట్టారు. ఆయన చారిటబుల్ ట్రస్ట్ నుంచి బెల్లంపల్లి ప్రాంతంలో నిధులను కుమ్మరించారు. అయినా 2018 ఎన్నికల్లో గెలుపు తృటిలో తప్పిపోవడంతో డీలా పడకుండా తనవంతు ప్రయత్నాలను అప్పటి నుంచి చేసుకుంటూ వస్తున్నారు. స్థానికులైన పార్టీ సీనియర్లు ,ఆశవాహులు చాలా మంది ఉన్నారు. మరి కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఎవరిని బరిలోకి దించుతుందో చూడాలి మరి. మరొక ప్రమాదం ఏమిటంటే ఇక్కడ బొగ్గగనుల ప్రాంతం కావడం, కమ్యూనిస్టులకు కూడా అడ్డ కావడం, ఒకవేళ కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టులతో పొత్తులో ఈ అసెంబ్లీ సీట్ ను కమ్యూనిస్ట్ దక్కించుకుంటే మాత్రం గడ్డం వినోద్ ఆశలు గల్లంతు కాక తప్పదు. ఎన్నికల్లో ఒకవేళ కాంగ్రెస్ తో పొత్తు పొడిచినా, పొత్తు కుదరక పోయినా పోటీకి గడ్డం వినోద్ సై అంటున్నారు. ఇక చెన్నూర్ నియజక వర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీది సేమ్ సీన్. ఇక్కడ బలమైన బిఆర్ఎస్ అభ్యర్థిగా తిరిగి బాల్క సుమన్ పోటీ చేస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ ఆచి, తూచి అడుగులు వేస్తుందన్నది పరిశీలకుల అభిప్రాయం. ఇటీవలే రెండోసారి పార్టీలో చేరిన మాజీ ఎం.ఎల్.ఏ నల్లాల ఓదెలుకు టికెట్ ఖరారవుతుందా లేక అశావాహులైన దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం భాస్కర్, సోతుకు సుదర్శన్, నూకల రమేష్‌లున్నారు.

# హరీష్‌రావు ఆదేశాలతోనే ప్రధాని ఫ్లెక్సీ చింపివేశారు

## మంత్రి స్థాయిలో ఇలాంటి వ్యవహారం సరైంది కాదు

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బాలరెడ్డి

కరీంనగర్, అక్టోబర్ 5 (మనం న్యూస్): సిద్దిపేట, హైదరాబాద్ రైలు ప్రారంభం సందర్భంగా స్థానిక మంత్రి హరీష్ రావు ఆదేశాలతోనే బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోడీ ఫ్లెక్సీలను చింపివేశారని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాలరెడ్డి ఆరోపించారు. మంత్రి స్థాయిలో ఆయన అలా వ్యవహరించడం సరైంది కాదన్నారు. గురువారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తోన్న పథకాల్లో మోడీ ఫోటోను ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిజెపి ఎదుగుదలను ఓర్వలేకనే బిఆర్ ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. వెంటనే మంత్రి హరీష్ రావు రైల్వే సిబ్బందికి క్షమాపణ చెప్పాలని అదే విధంగా ప్రభుత్వ ఆస్తిని నష్టం చేసిన మంత్రి హరీష్ రావు, నరేంద్ర మోడీ ఫ్లెక్సీ ఫోటోను చింపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ పూర్ణచందర్ రెడ్డి, జిల్లా మజ్దూర్ సెల్ కన్వీనర్ కారం రవి ప్రసాద్, బిజెపి కిసాన్ మోర్చ కొత్తపల్లి మండల అధ్యక్షులు చిట్కూరి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు నాగుల వెంకటేష్ గౌడ్, నాయకులు పెంటి రాజమౌళి, నిషాని తిరుపతి, చెప్పాలా సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఉద్యోగులకు

# 32శాతం లాభాల వాటా

మొదటి పేజీ తరువాయి..

చేసి ఉండాలి. ఇక ఎవరికీ ఎంత శాతం అనే వివరాల్లోకి వెళితే అండర్ గ్రౌండ్ వారికి ఒక్క ఆక్యువల్ మస్టర్‌కు 662.74 రూపాయలు లెక్కలోకి తీసుకోవడం జరుగుతుంది. ఇక సర్ఫేసు అనగా ఓపెన్ కాస్ట్, కోల్ స్క్రీనింగ్ ప్లాంట్, జైపూర్ పవర్ ప్లాంట్ వారికి ఒక్క ఆక్యువల్ మస్టర్ కు 524.66 రూపాయలు, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని ఉద్యోగులకు ఆక్యువల్ మస్టర్‌కు 484.31 రూపాయల వంతున చెల్లిస్తారు. ఈ లెక్కన ఒక్కొకరికి లక్షకు పైగా నుంచి రెండు లక్షల రూపాయల వరకు పైగా లాభాల వాటాను అధికారులు, ఉద్యోగులు పొందనున్నారు. గత 2021-22 వార్షిక సంవత్సరం లాభాలను ఒకసారి పరిశీలిస్తే 30 శాతం వాటాతో 368 కోట్ల పంపిణీ జరిగింది. అండర్ గ్రౌండ్ వారికి ఒక్క ఆక్యువల్ మస్టర్‌కు 347.75 రూపాయలు, సర్ఫేసు అనగా ఓపెన్ కాస్ట్, కోల్ స్క్రీనింగ్ ప్లాంట్, జైపూర్ పవర్ ప్లాంట్ వారికి 275.30 రూపాయలు, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని వారికి 254.12 రూపాయల వంతున చెల్లించారు. ఇక గొప్ప విషయం ఏమిటంటే గత సింగరేణి 130 సంవత్సరాల కాలంలో ఈ సారి లాభాల వాటా సరి కొత్త చరిత్ర. కాగా ఇక్కడో విషయం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అంగీకరించ వలసిన ముఖ్య విషయం ఏమిటంటే , ఇంత పెద్ద మొత్తంలో లాభాల వాటా పొందుతున్నారంటే బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతల యజ్ఞంలో ప్రతి కార్మికుడు, అధికారుల కష్టం, చెమట, సమిష్టి కృషి ఫలితమే అనేది బయటి వారు ఎవ్వరైనా అంగీకరించాలిసిన విషయమనే చెప్పాలి. ఇక లాభాల వాటా చెల్లింపు విషయం కూడా తేలడంతో ఇక మిగిలిన దీపావళి బోనస్ పై దృష్టి పెట్టారు. ఈ నెల 9న జాతీయ సంఘాలతో కోల్ ఇండియాలో చర్చలు జరుగనున్నాయి.

## కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆరోపణల్లో నిజం లేదు

## మున్సిపల్ చైర్మన్ రాజయ్య

మంచిర్యాల, అక్టోబర్ 5 (మనం న్యూస్ ): మంచిర్యాల మున్సిపాలిటిలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల వార్డులలో అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వడం లేదని వారు చేస్తోన్న ఆరోపణల్లో వాస్తవం లేదని మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యతనిస్తున్నట్లు, కాంగ్రెస్ కౌన్సిలర్ల వార్డుల అభివృద్ధి విషయంలో పక్షపాత ధోరణి తమకు లేదన్నారు. తొమ్మిది మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లున్న వార్డులకు ఇప్పటి వరకు 15.63 కోట్ల రూపాయల నిధులను కేటాయించినట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా కాకా జయంతి వేడుకలు

## జివిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



చిగురుమామిడి, అక్టోబర్ 5 (మనం న్యూస్): మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి జయంతి వేడుకలను గురువారం జివిఎస్ ఫౌండేషన్ అధ్యక్షులు మాసం రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసినఅన్నదాన కార్యక్రమాన్ని పిసిసి కార్యవర్గ సభ్యులు కేడం లింగమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మీ, డిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టి మండల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, బిజెపి మండల కార్యదర్శి పైడిపల్లి శ్రీనివాస్,సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు వెన్న రాజు మైనారిటీ నియోజకవర్గ నాయకులు శంషొద్దీన్ మాల సంఘం నాయకులు కృష్ణస్వామి పలువురు నాయకులు కాకా తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు రొట్టె రవీందర్ నాగలి అంజయ్య తాడెం శ్రీనివాస్ కొప్పుల భాస్కర్ జిల్లా సదానందం జయరాజు నాగలి అనంత రాములు బోలుమల్ల రాజు వేల్పుల లక్ష్మణ్ వేల్పుల సదానందం జిల్లాల పరశురాములు బెజ్జంకి లింగమూర్తి కోరి సదానందం కొర్రి చందు తదితరులు పాల్గొన్నారు.

## సుడా సమావేశం



కరీంనగర్, అక్టోబర్ 5 (మనం న్యూస్): శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ కార్యాలయంలో గురువారం సుడా చైర్మన్ జివి.రామ కృష్ణారావు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రామకృష్ణారావు, సుడా వైస్ చైర్మన్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ సుడా పరిధిలో లే అవుట్ ల అనుమతుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని, లే-అవుట్ ల అనుమతులు నిబంధనల ప్రకారమే ఇవ్వాలని సూచించారు. సుడా పరిధిలోని గ్రామాల్లో నగర సుందరీకరణ, వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్, సిసి రోడ్లు, ట్యాంక్ బండ్ ల నిర్మాణాలకు 7.13 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం 15 కోట్ల రూపాయలతో సుడా పరిధిలో నిర్మాణంలో ఉన్న పనులలో నాణ్యత లోపం లేకుండా, పనులలో జాప్యం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులకు సూచనలిచ్చారు. సుడా పరిధిలోని గ్రామాల నుండి ఎల్ఆర్ఎస్ కింద మొత్తం 15వేల569 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ ధరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ప్రారంభమైందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా సభ్యులు చీటి రాజేందర్‌రావు, మంద రమేష్, చిగిరి శోభ, తోట మధు, వొళ్లాల శ్రీనివాస్, వంగర రవీందర్, కాటం సురేష్, తిరుపతి నాయక్, సుడా అధికారులు నాగమల్లేశ్వర్ రావు, కిష్టప్ప, విద్యాసాగర్, వెంకటేశం, సత్తయ్య, ఆంజనేయులు, రింషా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిసి స్టడీ సర్కిల్ ప్రభంజనం..

### ఎనిమిది మంది అభ్యర్థులకు పోలీస్ ఉద్యోగాలు



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 5 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన బిసి స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ తీసుకున్న 8 మంది అభ్యర్థులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఉద్యోగాలు పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు పులి అరవింద్, రెడ్డవేని మధు, బసని సూర్యప్రకాష్, చిగురు రమేష్, మహమ్మద్ హైమాద్, ఆడేపు మహేశ్, పాలకుర్తి మమత, అచ్చ శ్రావణ్‌లతో పాటు జిల్లా బిసి సంక్షేమ అధికారి రాఘవేందర్, కౌన్సిలర్ గెంత్యాల శ్రీనివాస్, సిబ్బంది హరీశ్, సురేశ్, దివ్య, కిరణ్మయి, మురళి, ప్రసాద్, అనితలు పాల్గొన్నారు.

## గాగిరెడ్డిపల్లి రెడ్డి సంఘం అధ్యక్షులుగా రంగారెడ్డి



చిగురుమామిడి, అక్టోబర్ 5 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి రెడ్డి సంఘం నూతన కమిటిని గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులుగా సింగిరెడ్డి రంగారెడ్డి, ఉపాధ్యక్షులుగా సింగిరెడ్డి స్వామి రెడ్డి, కోశాధికారిగా సింగిరెడ్డి రాజేశ్వరరెడ్డి,డైరెక్టర్ లుగా సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రవిందర్ రెడ్డి, రాజిరెడ్డి, లింగారెడ్డి, వడ్లకొండ నరేందర్ రెడ్డి, కలువల రాజేశ్వర్ రెడ్డి, కలువల సంపత్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన కుల బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం సభ్యులంతా ఐక్యతగా ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు.

## నిబంధనలు పాటించని చెన్నై షాపింగ్ మాల్‌కు

# అనుమతెలా ఇచ్చారు..?

**- ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నా.. పట్టించుకోరా..?**

**- ప్రైవేటు దుకాణం కోసం బారికేడ్లు పెట్టి ట్రాఫిక్ మళ్లించడమేమిటి..?**

**- ట్రాఫిక్ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతాం : ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్**




కరీంనగర్, అక్టోబర్ 5 (మనం న్యూస్): కరీంనగర్‌లో ఇటీవల ప్రారంభించిన చెన్నయి షాపింగ్ మాల్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసినా, నగర పాలక సంస్థ అధికారులు ఏ విధంగా అనుమతులిచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, బండారి శేఖర్‌లు డిమాండ్ చేశారు. కనీస పార్కింగ్ స్థలం లేకున్నప్పటికీ ప్రధాన రహదారి వెంట షాప్ నిర్వహణకు అనుమతివ్వడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. గురువారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి కోర్టు నుండి బస్టాండు వెళదామంటే తీవ్రమైన ట్రాఫిక్‌తో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మున్సిపల్, పోలీస్ యంత్రాంగం బారికేడ్‌లు పెట్టి ఆర్టీసీ బస్సులను దారి మళ్ళించడం ఏమిటని ప్రశ్నించారు. అంత పెద్ద షాపింగ్ మాల్‌కు నిర్మాణం అనుమతులు ఇచ్చే ముందు పార్కింగ్ స్థలం ఉందా..? ఒక వేళ ఉంటే అది సరిపోతుందా..? అనే విషయాన్ని కనీసం పరిగణలోకి తీసుకోకుండా అనుమతులివ్వడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రాంగం ఒక్క చెన్నయి షాపింగ్ మాల్ కోసం ఊడిగం చేస్తోందని ఆరోపించారు. షాపింగ్ కోసం వస్తున్న వినియోదారులకు సరైన పార్కింగ్ ఏర్పాట్లు లేకపోవడంతో వినియోగదారులు వాహనాలను రోడ్లపైనే ఇరువైపులా పార్కింగ్ లు చేస్తున్నారని అన్నారు. దీనితో ఆ దారి వెంట వెళ్లే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ షాపింగ్ మాల్ నిర్మాణం అనుమతుల కోసం పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు వారు ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఈ షాపింగ్ మాల్ అనుమతులపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. జీవనోపాధి కోసం రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే స్ట్రీట్ వెండర్లను నిత్యం వేధిస్తోన్న నగర పాలక సంస్థ అధికారులు, పోలీసు సిబ్బంది మరి షాపింగ్ మాల్ పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంపై అనేక అనుమానాలున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన చెన్నయి షాపింగ్ మాల్ పై తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమంగా అనుమతులిచ్చిన అధికారులపై శాఖా పరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆలిండియ ఫార్వర్డ్ బ్లాక్ నగర అధ్యక్షులు సత్యారావు , కార్యదర్శి వాషిమ్ హైమద్, చొప్పదండి ఏమ్మెల్యే అభ్యర్థి విజయ్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్ కుమార్, పులిమాటి సంతోష్, యూత్ లీగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బద్రినేత నాయకులు హరీష్ , రాజు ,సల్మాన్ , అరవింద్ పాల్గొన్నారు.



## చెన్నూర్‌లో పర్యటించిన బాల్క సుమన్

### బతుకమ్మ చీరెలు, క్రీడా సామాగ్రి పంపిణీ

మంచిర్యాల, అక్టోబర్ 5 (మనం న్యూస్): ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ గురువారం చెన్నూర్ పట్టణంలో పర్యటించారు. చెన్నూర్ నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన చెన్నూరును రెవిన్యూ డివిజన్ చేయడం, ఆస్నాద్, పారుపల్లి లను మండలాలుగా చేయడం లాంటివి ప్రభుత్వం మంజూరు చేసిన తర్వాత చెన్నరు పట్టణానికి విచ్చేసిన ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. బాణసంచా కాల్చి. స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి సుమన్ పూలమాల సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండగ కానుకగా అందిస్తున్న 83వేల626 బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. అదేవిధంగా క్రీడాకారులకు 178 క్రీడా సామాగ్రి కిట్లను అందించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్‌కు మద్ధతు తెలుపుతూ చెన్నూరు బార్ అసోసియేషన్ సభ్యులు పట్టణంలోని కోర్టు సముదాయంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు . దీనికి సంబంధించిన పత్రాన్ని బాల్క సుమన్ కు అందించారు. ఈ కార్యక్రమంలో శాట్స్ చైర్మన్ ఆంజనేయ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**- నిబంధనలను పాటించని షాపింగ్ మాల్ పై అధికారుల ఉదాసీనతెందుకు..? : సిపిఐ**




కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 5 (మనం న్యూస్): ప్రజల రవాణాకు ఇబ్బందులకు గురి చేస్తున్న చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యంపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను కోరారు. గురువారం సిపిఐ ఆధ్వర్యంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ట్రాఫిక్ సిఐ రమేష్‌ను పోలీస్ స్టేషన్‌లో కలసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లిరాజు మాట్లాడుతూ నగరంలో కొత్తగా ప్రారంభించిన చెన్నై షాపింగ్ మాల్ వల్ల ఆ దారిలో వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ట్రాఫిక్ జామ్‌తో రవాణా నిలిచి పోతుందన్నారు. ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా, ట్రాఫిక్ పోలీసులు పర్యవేక్షణ కొరవడిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెన్నై షాపింగ్ మాల్ నిర్మిస్తే స్థానిక మంత్రి గంగుల కమలాకర్ ఎలా ప్రారంభించారని ప్రశ్నించారు. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కాసులకు ఆశపడి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇష్టారీతిన రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని, ఫోర్ వీలర్ వాహనాలు రోడ్డుపైనే నిలిపివేయడంతో దాదాపు అర కిలోమీటర్ మేర అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వెంటనే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అలాగే ట్రాఫిక్ పోలీసులు ప్రజల రవాణాకు అంతరాయం కలుగకుండా చూడాలని, నిబంధనలకు విరుద్ధంగా షాప్ నిర్వహిస్తున్న చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యంపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి

## ఆర్సీఓ గోపీచంద్ నాయక్




లక్షెట్టిపేట్, అక్టోబర్ 05 (మనం న్యూస్): క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్ సి ఓ గోపీచంద్ నాయక్ అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే గురుకులంలో గత ఐదు రోజులుగా సాగుతున్న అండర్ 14,19 క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్సీవో మాట్లాడుతూ గురుకుల పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలు ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగడం సంతోషకర మన్నారు. విద్యార్థులు క్రీడల పైన ఎలా దృష్టి పెట్టి కష్టపడి విజయం సాధించాలని చూస్తారో అలాగే విద్యపై కూడా శ్రద్ధ చూపినట్లయితే భవిష్యత్తులో రాణించ గలుగుతారన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయినంత మాత్రాన్ని నిరాశ పడవద్దనీ, మళ్లీ సాధన చేయాలని,చేసిన తప్పులను దృష్టిలో ఉంచుకొని మళ్లీ పోటీలలో అలాంటి తప్పులు చేయకుండా ఆడినట్లయితే విజయం ఖచ్చితంగా సొంతమవుతుందన్నారు. అనంతరం డి సి ఓ షేరు శ్రీధర్ మాట్లాడుతూగత ఐదు రోజులుగా క్రీడాకారులంతా ప్రశాంతంగా ఆటలాడడం చాలా సంతోషంగా ఉందన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ గౌతమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సాధన చేస్తే సాధ్యం కానిది ఏది ఉండదని అన్నారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో గెలవడంతోపాటు రాష్ట్రస్థాయిలో కూడా పట్టుదలతో ఆడి విజయం సాధించి మహాత్మ జ్యోతిబాపూలే సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారులు సిద్ధం కావాలన్నారు. పాటలపై ఎంత శ్రద్ధ వహిస్తారో, అదేవిధంగా శనివారం నుండి జరగబోయే పరీక్షల్లో కూడా పోటాపోటీగా చదివి ఎక్కువ మార్కులు సంపాదించాలని తెలిపారు. అండర్ 19 విభాగంలో లక్షెట్టిపేట బాలుర జట్టు ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, అండర్ 14 విభాగంలో గుడి పేట బాలుర జట్టు ప్రథమ స్థానాన్ని గెలుపొందింది. పోటీలలో గెలుపొందిన ఆర్ సి ఓ విజేతలకు బహుమతులను అందజేశారు. బహుమతి కార్యక్రమానికి ముందు విద్యార్థులు చేసిన యోగ, పిరమిడ్ విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బాలికల గురుకుల పాఠశాల ఇన్చార్జి నాగచంద్ర, ఏటీపీ సునీత, పిడి రాజేష్, పీఈటి కార్తీక్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువతకు ఘన సన్మానం



చిగురుమామిడి, అక్టోబర్ 5 (మనం న్యూస్): ప్రభుత్వం ప్రకటించిన పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామ ప్రజలు గురువారం ఘనంగా సన్మానించారు. ముల్కనూరు గ్రామానికి చెందిన నారాయణపురం సంపత్ స్వరూపల కుమారులు అజయ్, నరేష్‌తో పాటు బరిగల బాబు రజిత దంపతుల కూతురు అఖిల కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం గ్రామంలో అభినందన సభ ఏర్పాటు చేసి ముగ్గురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మహాసభ అధ్యక్షులు పేసరి రాజేశం, బుర్ర తిరుపతి గౌడ్, పూదరి వేణు, బరిగల సదానందం, అనగోని అంజనేయులు, కయ్యం శ్రీనివాస్, రంగు శ్రీధర్, చిలివేరి వెంకటేష్, హమీద్, పూదరి రాజు, చిలివేరి శ్రీనివాస్, కన్నో సతీష్, బరిగెల మధు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



శంకరపట్నం, అక్టోబర్ 5 (మనం న్యూస్): శంకరపట్నం మండలం రాజాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం తాడికల్ యూత్ అసోసియేషన్ సభ్యులు హన్మండ్ల సాయిచరణ్, దుస్స సాగర్, అన్నపూర్ణ అధ్వర్యంలో మధ్యాహ్న భోజనం కోసం ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఫొటో, వీడియో గ్రాఫర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

### కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 5 (మనం న్యూస్): జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫొటో గ్రాఫర్, వీడియో గ్రాఫర్) పోస్టును పొరుగు సేవల పద్ధతిన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు ద్వారా సినిమాటోగ్రఫీలో డిప్లొమా, తత్సమాన అర్హత కలిగిన వారు వీడియో గ్రాఫరుకు, 10వ తరగతి సమానమైన విద్యార్హత కలిగి, ఏదైనా పరపతి కలిగిన ఫోటోస్టూడియోలో ఐదు సంవత్సరాల అనుభవం ఉన్న వారు ఫొటోగ్రాఫరుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల వారు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో గానీ, వెబ్ సైట్ ద్వారా గానీ ఈ నెల 6వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ నోటీసు బోర్డుపై పేర్కొన్న వివరాలు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.

## జాతీయ స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి



కరీంనగర్, అక్టోబర్ 5 (మనం న్యూస్): జాతీయ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుండి 8వ తేదీ వరకు రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరగనున్న 42 వ జాతీయస్థాయి జూనియర్ అండర్ – 19 షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థి డి.అశ్విత్ పటేల్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన విద్యార్థి అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో జరిగిన జూనియర్ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటిలలో అండర్–19 బాలుర జూనియర్ విభాగంలో అశ్విత్ పటేల్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన డి.అశ్విత్ పటేల్ ను పాఠశాల చైర్మన్ డాక్టర్ ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ , సమన్వయకర్తలు రాము,రబీంద్ర పాత్రో,హరిప్రియ,సరిత పి.ఇ.టి. లు గోలి సుధాకర్, సరిగోమ్ముల రాజు, పండుగ సంతోష్ పాల్గొన్నారు.

## దళిత సంఘాల నేత అల్వాల మల్లేశం మృతి



తిమ్మాపూర్, అక్టోబర్ 5 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని రామకృష్ణ కాలనీకి చెందిన అంబేద్కర్ సంఘ నాయకులు, దళిత సంఘాల నేత అల్వాల మల్లేశం గురువారం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, అభిమానులు ఆయన మృతదేహం వద్ద ఘన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు బోయిని కొమురయ్య మాట్లాడుతూ దళిత సంఘాల బలోపేతానికి, దళితులను చైతన్యపరచడంలో మల్లేశం కృషి ఎనలేనిదని, గ్రామ గ్రామాన తిరుగుతూ అంబేద్కర్ యువజన సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత అల్వాల మల్లేశంది అని చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు బోయిని కొమురయ్య, సాంబయ్య, మాతంగి శంకర్, పారునంది జలపతి, కిన్నెర అంజి సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, అభిమానులు ఉన్నారు.



## క్యాతనపల్లి చెరువులో చేప పిల్లల విడుదల

రామకృష్ణాపూర్, అక్టోబర్ 5 (మనం న్యూస్): క్యాతనపల్లి మున్సిపాలిటీలోని క్యాతనపల్లి ఊర చెరువులో మత్స్యశాఖ అందిస్తున్న చేప పిల్లలను ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్, శాట్స్ చైర్మన్ ఆంజనేయులు గురువారం విడుదల చేశారు.ఈ కార్యక్రమం లో క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ జంగం కళ,వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, పొలం సత్యనారాయణ, పార్వతి విజయ,బిఆర్ఎస్ పట్టణ ఇంఛార్జ్ గాండ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్యారంటీ కార్డుల పంపిణీ



కరీంనగర్, అక్టోబర్ 5 (మనం న్యూస్): పద్దెనిమిదవ డివిజన్ రేకుర్తి లోని ఎస్ఎస్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల కార్డులు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కట్టివ్వలేదని మహిళలను ఆదుకోలేదన్నారు. కాంగ్రెస్ గ్యారంటీ పథకాల కార్డుల పట్ల ప్రజల్లో విశేష స్పందన వస్తోందని తెలిపారు. అడ్డగోలు కరెంటు బిల్లులతో పెరిగిన గ్యాసు నిత్యావసర వస్తువుల ధరలతో సతమత మవుతున్నామని కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు బాగున్నాయని మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఇల్లు లేని పేదలకు భూమితో పాటు ఇల్లు కట్టుకోవడానికి అయిదు లక్షల రూపాయలు సాయం అందించడం ద్వారా నీరు పేదల స్వంతింటి కల నెరవేరుతుందని నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పథకాలు బాగున్నాయని రాబోయే ఎన్నికలలో తప్పకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలబద్రి శంకర్, అస్తపురం దీక్షిత్,బషీర్,ఎండి చాంద్,అస్తపురం రమేష్, ఎండి తాజ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళకు పునర్జీవం అందించండి



కరీంనగర్, అక్టోబర్ 5 (మనం న్యూస్)ః దినసరి పని చేసుకుంటూనే పూట గడిచే నిరుపేద కుటుంబం వారిది. ఇద్దరు అమ్మాయిలున్న ఆ కుటుంబాన్ని కూలీ నాలీ చేసి పోషించుకుంటూ వస్తున్నారు. దేవుడు కనికరించలేదో.. విధి వక్రించిందో గానీ, ఆ పిల్లల తల్లికి పేగు ఇన్‌ఫెక్షన్ అయ్యి ఆస్పత్రిలో చేరింది. మెడలో ఉన్న మంగళ సూత్రాన్ని అమ్మి, అందిన దగ్గర అప్పులు చేసిన ఆ కుటుంబం ఇన్‌ఫెక్షన్ అయిన పేగును శస్త్ర చికిత్సద్వారా తొలగింపజేసింది. ఇప్పుడు పేగును అతికించేందుకు మరో శస్త్ర చికిత్స అవసరమైంది. కానీ దానికి చెల్లించేందుకు ఆ నిరుపేద కుటుంబం వద్ద చిల్లిగవ్వ కూడా లేదు.

**- శస్త్ర చికిత్సకు డబ్బులు లేక అల్లాడుతున్న మహిళ**

**- మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు ఆదుకోవాలని విజ్ఞప్తి**

సదరు మహిళను ఆస్పత్రిలోనే ఉంచి దయామయులెవరైనా కనికరిస్తారేమోనని ఆశగా ఎదురు చూస్తున్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన పల్లవి అనే మహిళది ఈ దీన గాథ. కూలీ నాలీ చేస్తేనే పూట గడిచే దుస్థితిలో ఉన్న ఆ కుటుంబానికి శస్త్ర చికిత్స చేయించడం భారంగా పరిణమించింది. జులై 1వ తేదీన మొదట శస్త్ర చికిత్స నిర్వహించగా, పూర్తిగా కోలుకునేందుకు మరో శస్త్ర చికిత్స అవసరమైంది. కానీ దానికి అవసరమైన మూడు లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం ఆమెకు అవసరమైన మందులు అందించడానికి కూడా ఆ కుటుంబం వద్ద డబ్బుల లేక ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. శస్త్ర చికిత్స చేయించే స్థోమత లేక గత మూడు నెలలుగా ఎదురుచూపులు చూస్తున్నారు. సహృదయం కలిగిన దాతలెవరైనా స్పందించి ఆర్థిక సహాయం అందిస్తారన్న ఆశతో ఉన్నారు. ఈ కుటుంబ దయనీయ స్థితి గురించి స్థానికులు సామాజిక మాధ్యమాల్లో వివరిస్తూ దాతల సాయం కోసం విజ్ఞప్తి చేస్తున్నారు. పల్లవికి కొత్త జీవితం అందించే దాతలు 80969 25980, 81065 48509 నంబర్లకు నగదు బదిలీ చేయాలని వేడుకుంటున్నారు.

**ప్రజాప్రతినిధులు స్పందించాలి : స్థానికులు**

పల్లవిని దీన స్థితి నుంచి రక్షించేందుకు జిల్లా మంత్రి గంగుల కమలాకర్, ఎంపి బండి సంజయ్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌లు చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మహిళకు శస్త్ర చికిత్స జరిగేలా చర్యలు తీసుకుని ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## హైదరాబాద్ భూముల పనైంది...

## ఇక సిరిసిల్ల భూములపై కెటిఆర్ దృష్టి

### సీనియర్ కాంగ్రెస్ నేత కెకె.మహేందర్ రెడ్డి

సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 5 (మనం న్యూస్)ః హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూముల పని పట్టిన మంత్రి కెటిఆర్, ఇప్పుడు సిరిసిల్ల భూములను కాజేసేందుకు దృష్టి సారించారని సీనియర్ కాంగ్రెస్ నేత, సిరిసిల్ల ఇంచార్జి కెకె.మహేందర్ రెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను బహిరంగ వేలంగా మలిచి డబ్బులు సంపాదించాలని చూస్తుందన్నారు. రాష్ట్రంలో భూముల ను అక్రమమించుకుని అమ్మకానికి పెడుతుందన్నారు. పట్టణీకరణ పేరుతో భూములను గుంజుకొని వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. విలీన గ్రామాలలో అనధికారికంగా భూములు సర్వే పేరిట భూములు లాక్కొని పేదల భూములు గుంజుకోని కడుపు మీద కొడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్థానిక మంత్రి దిగి వచ్చి రేపటి వేలం పాట ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు,జిల్లా చేనేత అధ్యక్షులు గొనె ఎల్లప్ప,బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు,జిల్లా నాయకులు యండి కాజా,గాంభీరవుపేట ప్రశాంత్,వంగ మల్లేశం,మంగ కిరణ్,నియోజకవర్గ ఓటజీ అధ్యక్షులు అల్లం సాయి,పట్టణ యూత్ అధ్యక్షులు చిందం శ్రీనివాస్,పట్టణ మైనార్టీ ప్రెసిడెంట్ యండి హమ్మద్,వెంకటేశం,గాజుల సాగర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న



రామగిరి,అక్టోబర్ 05 మనం న్యూస్ : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న కోరారు.గురువారం మంథని ఆర్డిఓ వి.హనుమాన్ నాయక్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. వీరి ద్వా రా రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. మంథని ఆర్డీవో స్పందించి జిల్లా కలెక్టర్ కి చేరవేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం వెంకన్న మాట్లాడు తూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థ ఉండదు అందరిని పర్మనెంట్ చేస్తానని కేసీఆర్ ఇచ్చిన హామీని నేటికి అమలు చేయలేదన్నారు. కాబట్టి దీనిని సింగరేణి వ్యాప్తంగా ఎమ్మార్వోలు, ఆర్డీవోల ను ,కలెక్టర్లను కలసి ప్రభుత్వం వైఫల్యాన్ని ఇందులో తెలియజేస్తూ భవిష్యత్ ఉద్యమానికి రూపకల్పన ఉంటుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామ్,రాజు, నాయక్, కే.స్వామి,మనోహర్,రవి,రాజు,కే లక్ష్మి ,యు.స్వప్న తదితరులు పాల్గొన్నారు.

### భారతదేశంలో కార్మికులకు

### అనేక హక్కులు కల్పించిన ఘనత వెంకటస్వామిదే



రామగిరి,అక్టోబర్ 05,మనం న్యూస్ : రామగిరి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రీ గడ్డం వెంకటస్వామి 94వ జయంతి సందర్భంగా పేదలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు మొలు మూరి శ్రీనివాస్ మాట్లాడు తూ గడ్డం వెంకటస్వామి ఏడుసార్లు పార్లమెంట్ సభ్యునిగా గెలిచి అనేకమైన కార్మికుల సంక్షేమం కోసం చట్టాలు తె చ్చిన ఘనత,ప్రావిడెంట్ ఫండ్ తెచ్చిన ఘనత కూడా వెంకటస్వామికే దక్కిందన్నారు. కంపెనీలలో ఫ్యాక్టరీలలో ఇండస్ట్రీలలో పనిచేస్తున్న కార్మికులకు కార్మిక చట్టాన్ని తెచ్చి ఎనిమిది గంటలే డ్యూటీ చేసే విధంగా ప్రతి కార్మికునికి నాలుగు రోజుల సెలవు దినాలను అమలు చేసిన ఘనత వెంకట స్వామిదే అని అన్నారు. కార్మిక శాఖ మంత్రిగా జాన్లి శాఖ మంత్రిగా కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యూసి సభ్యుడిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీని ఆదేశించిన ఘనత కూడా వెంకటస్వామికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్,బిజెపి ఐటి సెల్ కన్వీనర్ తోట్ల రాజు,సీనియర్ నాయకులు యాట బుమేష్,కందుల రమేష్,రాము,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికలపై స్టే కోసం హై కోర్టునాశ్రయించిన యాజమాన్యం

**- 11 వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం**

**- 6న నామినేషన్ వేయనున్నట్లు ప్రకటించిన ఎఐటియుసి, బిఎంఎస్‌లు**

మంచిర్యాల, అక్టోబర్ 5 (మనం న్యూస్): సింగరేణి ఎన్నికలు వాయిదా వేయాలని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి సుప్రీం కోర్ట్ న్యాయవాది అయిన అరవింద్ సూద్ ను సింగరేణి యాజమాన్యం పిలిపించింది. ఆయన గురువారం హై కోర్టులో సింగరేణిలో 12 సంఘాలు ఎన్నికలు వాయిదాను కోరాయని, అంతే కాక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఎన్నికలు వాయిదా వేయాలని కోరినట్లు ఎఐటియుసి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, బిఎంఎస్ కార్యదర్శి పి.మాధవ నాయక్ లు వేరువేరుగా తెలిపారు . సింగరేణి ప్రాంతం మావోయిస్టుల ప్రభావిత ప్రాంతం కాబట్టి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నం దున ప్రస్తుతం ఎన్నికలు జరుపలేమని, అసెంబ్లీ ఎన్నికల తరువాత సింగరేణిలో ఎన్నికలు జరుపుతామని హై కోర్టును కోరినట్లు తెలిపారు. తరువాత మా యూనియన్ తరపున అడ్వకేట్ విద్యాసాగర్ వాదనలు వినిపించారని అన్నికార్మిక అంఘాలు ఎన్నికలకు ఒప్పుకున్న తరువాతనే ఎన్నికల చీఫ్ లేబర్ కమిషనర్, ప్రస్తుత డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్రీనివాసును ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియమించినట్లు ఆయన ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారని, దాని ప్రకారమే ఎన్నికలు జరపాలని హై కోర్టును కోరినట్లు వారు తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఈ కేసును ఈనెల 11వ తారీకుకు వాయిదా వేసిందన్నారు. కావున ఎన్నికల ప్రక్రియ ఆగదని, ఈ నెల 6వ తేదీ నామినేషన్‌లు వేయడం ఖాయమని ఏఐటియుసి, బిఎంఎస్‌లు ప్రకటించాయి.

ఇక 7వ తేదీవరకు నామినేషన్ వేయని సంఘాలు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం లేదు. కనుక ఎన్నికల ప్రక్రియపై కొన్నికార్మిక సంఘాలు చేసే దుష్ప్రచారాలను నమ్మవద్దని కార్మికులకు వారు విజ్ఞప్తి చేశారు .

## ఫోటో గ్రాఫర్ల సేవలు మరువలేనివి

### పోస్టార్ ఆవిష్కరణలో ముత్తారం ఎస్సై మధుసూదన్‌రావు



ముత్తారం,అక్టోబర్ 05,మనం న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో సేవలం దిస్తున్న ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సేవలు ఎంతో గొప్ప పని,వారి సేవలు మరువలేనివని ముత్తారం ఎస్ఐ మధుసూధన్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మండల ఫోటో,అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కేబిరా కన్వెన్షన్ హాల్ ఎల్బీనగర్ లో జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్ల ఆవిష్కరణ ను ఎస్ఐ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు అనుము వీరస్వామి,ఉపాధ్యక్షులు తిర్రి శ్రీనివా స్, ప్రధాన కార్యదర్శి రాజేందర్,కోశాధికారి గూట్ల తిరుపతి, చొప్పరి రమేష్, దేశిని రాజు,వెంగళరాజు,కుమార్,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం




రామగిరి,అక్టోబర్ 05,మనం న్యూస్ : అక్టోబర్ 05 ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా లైన్స్ క్లబ్స్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో ప్రగతి స్కూల్ నందు పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి,అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఎన్ని వందల వృత్తులు ఉన్నా వారందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి,అందుకే సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అంటే ఎంతో గౌరవం ఉంటుందని వారిని ఎల్లప్పుడు గౌరవించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు కేశవరెడ్డి,దొడ్ల శ్రీనివాస్,మేకల మారుతి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు



సుల్తానాబాద్,అక్టోబర్ 05,మనం న్యూస్ : మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి 94వ జయంతి సందర్భంగా గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి (జిఎస్ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సుల్తానాబాద్ పట్టణం లోని కాకా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. అనంతరం సుల్తానాబాద్ వికాసం వికలాంగుల పునరావాస కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ స్వర్గీయ కాకా వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని,వారి సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని పెద్దపల్లి జిల్లాకి కాకా పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇగురం రామస్వామి,కందుల శ్రీనివాస్,ఆకుల లక్ష్మణ్, కనుకుంట్ల జోగేందర్,శేఖర్ మాస్టర్,వేణు,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ క్యాంపులో పలు వైద్య పరీక్షలు



రామగిరి,అక్టోబర్ 05,మనం న్యూస్ : రామగిరి మండలం రత్నపూర్‌లో గురువారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంప్ ను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎస్‌సీ హెల్త్ కేర్ వారు మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. వివిధ రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పెండ్లి రమ్య,సిబ్బంది ఏ.తిరుమాలేశ్వరి, కృష్ణ,కృష్ణ ప్రసాద్,మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



సుల్తానాబాద్,అక్టోబర్ 05,మనం న్యూస్ : సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు కంటి చూపును మెరుగుపరచాలనే సుదుద్దేశంతో సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం రేకుర్తి కంటి ఆసుపత్ర డాక్టర్లచే ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని గ్రామ సర్పంచ్ మూల స్వరూప రాజేశంగౌడ్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి పరిసర ప్రాంత గ్రామాల నుండి సుమారు 140 మందికి పైగా ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో 25 మందికి ఉచితంగా మోతె బిందు(కంటి శుక్లాల( శస్త్రచికిత్స కొరకు రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రికి బస్సులో పంపించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి,కోశాధికారి రాయల్ల నవీన్,తమ్మనవేని సతీష్,ఎంపిటిసి మండల రమేష్,ఉపసర్పంచ్ ఎర్రవెల్లి రామారావు,వార్డు సభ్యులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

గోదావరిఖని, అక్టోబర్ 5 (మనం న్యూస్): రామగుండం ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ నంది వెంకటేష్,చలిమడుగు నాగిరెడ్డిలకు గురువారం సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ జైలు శిక్ష విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి దొరకడం, అధిక మోతాదులో మద్యం సేవించి ఉండడం వలన సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ గోదావరిఖని దుర్గా వెంకటేష్ వారికి ఐదు రోజుల జైలు శిక్ష విధించారు.

# పూసాలలో బతుకమ్మ చీరల పంపిణీ

సుల్తానాబాద్,అక్టోబర్ 05,మనం న్యూస్ : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని పూసాలలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్,ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు చేతులు మీదుగా బతుకమ్మ చీరలు గురువా రం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ఆడపడుచులు బతుకమ్మ పండుగను సంబరంగా జరుపుకునేందుకు సీఎం కేసీఆర్ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు దేశంలోని ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రపం చంలోనే అంత పెద్ద గొప్ప పండుగ ఎక్కడ లేదని పండు గలకు ఆడబిడ్డలను పిలిచి ఉన్నంతలో సారె పెట్టి సాగనంపే సాంప్రదాయం తెలంగాణలో తప్పితే ప్రపంచంలో ఎక్కడా చూడబోమన్నారు. సీఎం కేసీఆర్ పేదింటి ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం రాష్ట్రమంతట మొదలు పెట్టి అన్నయ్యడని తెలిపారు. మహిళలు ఆనంద ఉత్సవాల నడుమ జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్,ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్‌గౌడ్,పద్నాలుగవ వార్డు కౌన్సిల ర్ గుర్రాల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి,గడ్డం ఆంజనేయులుగౌడ్,బిఎల్‌వోలు అంగన్వాడి ఆశ వర్కర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## చట్టాల గురించి అందరూ అవగాహన పెంచుకోవాలి

### బాల సంరక్షణ భవన్ కోఆర్డినేటర్ సుగుణ

### బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం



సుల్తానాబాద్, అక్టోబర్ 05, మనం న్యూస్ : సుల్తానాబాద్‌లోని స్థానిక శ్రీవాణి ఇంటర్,డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చైల్డ్ లైన్(1098) డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాల సంరక్షణ భవన్ కో ఆర్డినేటర్ సుగుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల సంరక్షణ కొరకు ఏర్పాటు చేసిన చట్టాల గురించి అందరూ అవగాహన పెంచుకోవాలని తెలుపుతూ,ఎవరైనా తల్లి తండ్రి లేని వారు అనాథ లు గాని లేదా తల్లి తండ్రులలో ఎవరో ఒకరిని కోల్పోయాయి వారు ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకుంటే వారికి ప్రభుత్వం నుండి నెలకు 4000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసినటువంటి 1098 కోఆర్డినేటర్ ఉమాదేవి మాట్లాడుతూ మీ చుట్టూ 18 సంవత్సరాలు నిండని బాలికలకు వివాహాలు జరిగినప్పుడు లేదా బాల కార్మికులు పనిచేసేటప్పుడు వారి వివరాలు 1098 కు ఫక్షన్ చేసి తెలియజేస్తే,ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి సహాయం కావాల్సిన వారికి తగు న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక,ప్రిన్సిపల్ బండారి కమలాకర్,బాలసాని శ్రీనివాస్ ,అధ్యాపకులు ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## గంగారంలో బతుకమ్మ చీరల పంపిణీ



కాల్వశ్రీరాంపూర్,అక్టోబర్ 05 మనం న్యూస్ : కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి చేతులు మీదుగా బతుకమ్మ చీరలు గురువారం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులు బతుకమ్మ పండుగను సంబరంగా జరుపుకునేందుకు సీఎం కేసీఆర్ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు దేశంలోని ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రపంచంలోనే అంత పెద్ద గొప పండుగ ఎక్కడ లేదని పండుగలకు ఆడబిడ్డలను పిలిచి ఉన్నంతలో సారె పెట్టి సాగనంపే సాంప్రదాయం తెలంగాణలో తప్పితే ప్రపంచంలో ఎక్కడా చూడబోమన్నారు. సీఎం కేసీఆర్ పేదింటి ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం రాష్ట్రమంతట మొదలుపెట్టి అన్నయ్యడని తెలిపారు. మహిళలు ఆనంద ఉత్సవాల నడుమ జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కొనకటి మల్లారెడ్డి,ఎంపిటిసి కదురు మానస సతీష్,పంచాయతీ కార్యదర్శి మామిడి రమేష్,వార్డు సభ్యులు గుడ్ల సంపత్,ఎండి హుస్సేన్,ఆవుల తిరుపతి,ముస్కు అశోక్, గ్రామప్రజా ప్రతినిధులు,ఐకెపి వివోలు పాల్గొన్నారు.

## అక్కినపల్లి శివజ్యోతికి గురుబ్రహ్మ అవార్డు ప్రధానం



ఎలిగేడు,అక్టోబర్ 05,మనం న్యూస్ : ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి శివజ్యోతి నాగరాజులకు అకాడమిక్ అచ్చు మెంట్ అవార్డు అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సమతా గోపాల నిలయంలో వరల్డ్ టీచర్స్ డే సందర్భంగా గురుబ్రహ్మ అవార్డు ముఖ్య అతిథులు ప్రభుత్వ అధికారి ఐఏఎస్ హోదా కమర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్,డాక్టర్ చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్యుకేషన్ అకాడమీ స్థాపించి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దడమే కాక భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ స్థాపించి ఎంతోమందికి సమాజసేవకురాలుగా పనిచేస్తున్నందుకు ఈ గురు బ్రహ్మ అవార్డు ఆమెకు అందజేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ జి.శ్రీధర్‌బాబు,డాక్టర్ సిహెచ్ వెంకటచారి,జయప్రకాష్ నాయర్,డాక్టర్ త్రిమూర్తి,తదితరులు పాల్గొన్నారు. అవార్డు అందుకున్న శివజ్యోతి,నాగరాజులను పలువురు గ్రామస్థులు అభినందించారు.